తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
19 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :

# ఎన్నికల వ్యయ పరిశీలన పారదర్శకంగా చేపట్టాలి

## ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకర నంద్ మిశ్రాలు

**ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 18 (జనంసాక్షి):** ఎన్నికల వ్యయ పరిశీలన పారదర్శకంగా చేపట్టాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకర నంద్ మిశ్రాలు అన్నారు. గురువారం వ్యయ పరిశీలకులు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని నూతన కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం, మీడియా సర్టిఫికేషన్ & మీడియా మానిటరింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రాల్లో చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నిఘాకు ఏర్పాటుచేసిన ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టీ టీములని కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నిఘా బృందాలకు సిసి కెమెరాలు, జిపిఎస్ ట్యాగ్ సిస్టం అమర్చి, కంట్రోల్ రూంలో ఏర్పాటు చెందిన స్క్రీన్ల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. సి-విజిల్, 1950 టోల్ ఫ్రీ ఫిర్యాదులు స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గురువారం నాటికి సి-విజిల్ ద్వారా 38 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ ద్వారా 64 ఫిర్యాదులు రాగా పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. మీడియా సర్టిఫికేషన్ & మీడియా మానిటరింగ్ కమిటీ ద్వారా రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మాధ్యమాలు, సోషల్ మీడియా ద్వారా ప్రచారంపై పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రచార ఖర్చును అభ్యర్థుల ఎన్నికల ఖర్చుగా పరిగణిస్తూ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా నగర పాలక కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, సిపిఓ ఏ. శ్రీనివాస్, అధికారులు తదితరులు ఉన్నారు.



# రోడ్డు ప్రమాద మరణాల్లో యువకులే అధికం

## వేసవి సెలవుల దృష్ట్యా తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలి

## పిల్లలకు వాహనాలు ఇవ్వద్దు

## యువకులు సరదా కోసం వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు

## సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): వేసవి సెలవు దృష్ట్యా తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని, యువకులకు, ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే గురువారం ఒక ప్రకటనలో కోరారు.గత నాలుగు నెలలుగా జిల్లాలో సంభవించిన రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా యువకులే ఉన్నారని తెలిపారు.ఈ సంవత్సరం 91 మంది రోడ్డు ప్రమాదాల బారిన పడి మరణిస్తే ఇందులో 40 మందికి పైగా 35 సంవత్సరాల లోపు యువకులే ఉన్నారని అన్నారు. ఈ గణాంకాలు ఆందోళన కలిగించే విషయం కావున తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సెలవులు ఉన్నందున విద్యార్థులు, యువకులు సరదా కోసం వాహనాలు నడుపుతూ వేగంగా వెళుతూ ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది కావున జాగ్రత్తగా ఉండాలని కోరారు. యువకులు సరదా కోసం వాహనాలు నడపడం, వేగంగా వెళ్ళడం, రైడ్స్ నిర్వహించడం లాంటి వాటికి దూరంగా ఉండాలని, సరదా కోసం ప్రమాదాల బారిన పడవద్దని అన్నారు. పోలీస్ శాఖ ఎన్ని భద్రత చర్యలు తీసుకున్న వ్యక్తిగత రక్షణ ఉండాలని, వాహనాలు నడిపేటప్పుడు నియంత్రణలో ఉండాలని అన్నారు.అధిక వేగంతో, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని అన్నారు. హెల్మెట్ ధరించాలని అన్నారు. ట్రిపుల్ రైడింగ్, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దన్నారు. రాంగ్ రూట్ లో వాహనాలు నడపవద్దని విజ్ఞప్తి చేశారు. ఇన్స్యూరెన్స్, లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని కోరారు.



# ప్రాణ ప్రతిష్టకు సిద్ధమైన,శ్రీ కోదండ రామాలయం

## 19 నుండి 21 వరకు ప్రతిష్ట మహోత్సవాలు

## ఈనెల 21 ఆదివారం విగ్రహ ప్రాణ ప్రతిష్ట, ధ్వజ స్తంభం ప్రతిష్టాపన



నేరేడుచర్ల(జనంసాక్షి ) : నేరేడుచర్ల పట్టణం దాతల సహాయ సహకారాలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. తాసిల్దార్ కార్యాలయం సమీపంలో దాతల సహాయ సహకారాలతో రెండు కోట్ల రూపాయలతో మిగతా 2లో..



# నల్లగొండలో మొదటి రోజు నాలుగు నామినేషన్

**నల్గొండ బ్యూరో, ఏప్రిల్18, (జనంసాక్షి)** లోకసభ ఎన్నికల లో భాగంగా గురువారం మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ సందర్భంగా నల్గొండ పార్లమెంట్ స్థానానికి 4 అభ్యర్థులు 6 సెట్ల నామినేషన్లను దాఖలు అయ్యాయని, నల్గొండ పార్లమెంట్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు.

చోల్లేటి ప్రభాకర్ స్వతంత్ర అభ్యర్థిగా 2 సెట్ల నామినేషన్ దాఖలు చేయగా, భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి తరపున వారి ప్రతిపాదకుడు మాధగోని శ్రీనివాస్ గౌడ్ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. సోషలిస్ట్ పార్టీ (ఇండియా) తరపున రచ్చ సుభద్రా రెడ్డి ఒక సెట్ నామినేషన్ను, ప్రజావాణి పార్టీ తరపున లింగిడి వెంకటేశ్వర్లు 2 సెట్ల నామినేషన్ ను దాఖలు చేసినట్లు ఆమె తెలిపారు.



# మైనర్ బాలికపై హత్యాచార కేసులో నిందితుడికి ఇరవై సంవత్సరాల సాధారణ జైలు

## జిల్లా ఎస్పీ చందనా దీప్తి

**నల్గొండటౌన్, ఏప్రిల్ 18(జనంసాక్షి)** మైనర్ బాలికపై హత్యాచార కేసులో నిందితుడికి సెక్షన్ ప్రకారం 20 సంవత్సరాల సాధారణ జైలు మరియు బాధితురాలికి 10 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని తీర్పు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.వివరాలలోకి వెళితే అంగోతు వినోద్ ఆయుర్వేద మందుల అమ్మకం దారుడు, R/o మర్రిపల్లి తాండ, చారకొండ మండలం,నాగర్ కర్నూల్ జిల్లా చెందిన అతను డిండి మండలానికి చెందిన 9 వ తరగతి చదువుతున్న మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పి ప్రేమ పేరుతో హత్యాచారం చేయగా బాధిత బాలిక తండ్రి పిర్యాదు మేరకు నిందితుని పైన కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం సరిఅయిన ఆధారాలు కోర్టుకి సమర్పించగా నేడు విచారణ అనంతరం నిందితుడికి 20 సంవత్సరాల సాధారణ జైలు శిక్ష మరియు బాధిత బాలికకు 10 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని తీర్పు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కేసులో సరిఅయిన ఆధారాలు సేకరించి కోర్టుకి అందజేసి నిందితుని శిక్ష పడే విధంగా చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ పి.పరశరాములు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ప్రస్తుత ఎస్ హెచ్ ఓ రాజు,సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పీపీలు వెంకట్ రెడ్డి, జైరామ్ నాయక్, సిడిఓ కృష్ణా, లైసెనింగ్ ఆఫీసర్స్ పి.నరేందర్, ఎన్.మల్లికా ర్జున్ను జిల్లా ఎస్పీ అభినందించినారు.



# ప్రాణ ప్రతిష్టకు సిద్ధమైన, శ్రీ కోదండ రామాలయం

శ్రీ కోదండ రామాలయం విగ్రహా ప్రాణ ప్రతిష్ట మహోత్సవానికి సిద్ధమైంది. ఈనెల 19 20 21 తేదీలలో సీతారామ,లక్ష్మణ,ఆంజనేయ స్వామి విగ్రహాలు,ధ్వజస్తంభం ప్రతిష్టాపన మహోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు శ్రీ కోదండ రామాలయం నిర్వహణ కమిటీ ఏర్పాట్లను పూర్తి చేసింది. ఆలయ నిర్మాణానికి ప్రముఖ వ్యాపారులు కీర్తిశేషులు రాచకొండ,సీతారామ నరసయ్య కుటుంబ సభ్యులు 18 కుంటల భూమిని విరాళంగా అందించారు. వేద పండితులు హైదరాబాద్ కు చెందినఉప్పల పనింద్ర శర్మ బృందం గ్రామ పురోహితులు నెమ్మది వెంకటరమణమూర్తి ఆధ్వర్యంలో ఈ నెల 19 న గణపతి పూజతో పూజలు ప్రారంభించనున్నారు. 20 తేది శనివారం హోమాలు మండప పూజ, నీరాజన మంత్రపుష్పాలు చేయనున్నారు. ఈనెల 21 ఆదివారం ఉదయం 10:52 నిమిషాలకు ఉత్తర పాల్గొని నక్షత్ర యుక్త మిధున లగ్న పుష్కరాంశ శుభముహూర్తాన శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ ధ్వజస్తంభ యంత్ర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించనున్నారు. ప్రతిష్ట అనంతరం శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం మహా అన్న ప్రసాదం పంపిణీ కలదని నిర్వాహకులు తెలిపారు. పట్టణ ప్రజలందరూ హిందూ బంధువులందరూ కుటుంబ సమేతంగా బంధుమిత్రులతో సీతారామ ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాలుపంచు కావాలని శ్రీ కోదండ రామాలయం కమిటీ వారు ఆహ్వానించారు.



## మర్రిగూడ ఇంచార్జ్ ఎంపీపీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కట్కూరి వెంకటేష్

మర్రిగూడ, ఏప్రిల్ 18, జనం సాక్షి: మర్రిగూడ మండల ఇన్చార్జ్ ఎంపీపీగా పదవి బాధ్యత స్వీకరించిన కట్కూరి వెంకటేష్, మండల పరిషత్ కార్యాలయంలో గురువారం 11 గంటలకు బాధ్యతలు స్వీకరించారు, ఈ కార్యక్రమానికి జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్,ఎంపీటీసీలు బంతిలాల్, విష్ణునగేష్ , పిఎసిఎస్ చైర్మన్ పందుల యాదయ్య, మర్రిగూడ మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య, పందుల రాములు, చెరుకు శ్రీరాములు, తమ్మడపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహ, కొంపల్లి నాగరాజు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్, పాల్గొని శుభాకాంక్షలు అందజేశారు.

## నల్లగొండ జిల్లా కేంద్రంలో రోజురోజుకు ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల అరాచకాలు: అమాయకులే వీళ్ళ టార్గెట్

నల్గొండటౌన్, ఏప్రిల్ 18(జనంసాక్షి) పెద్ద పెద్ద వాహనాలకు ఫైనాన్స్ చేస్తామని చెప్పి లోన్లు అంటగడతారు. వీరిని నమ్ముకొని ఆస్తి పత్రాలను వీళ్లకు అంటగడతారు. ఒక్క కిస్తీ పెండింగ్లో ఉన్న ఫైనాన్సర్ల తెలివిని ఉపయోగించి బండ్లను సీజ్ చేసి అధిక వడ్డీ రేటు తో కలిపి మొత్తం ఫైనాన్సును క్లియర్ చేశాకే బండిని ఇస్తామని లేదంటే వారి బండ్లను సీజ్ చేసి ముప్పు తిప్పలు పెట్టడమే వారి టార్గెట్. ఇటువంటి ఘరానా మోసమే నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎల్విటి మార్కెట్లో అరుణ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఒక కంపెనీ అమాయకుడికి వట్టి మాటలు చెప్పి లోన్ ను సాంక్షన్ చేశారు. ఒక కిస్తీ పెండింగ్ ఉండటంతో వారి బండిని సీజ్ చేసి తీసుకొని వెళ్లారు. అనంతరం ఆ కిస్తీని కట్టిన బాధితుడు తిరిగి తన బండిని ఇవ్వమని ఫైనాన్స్ వారిని కోరగా బాధితులని ముప్పు తిప్పలు పెట్టడం మొదలుపెట్టి వారి చాతుర్యమైన తెలివిని ఉపయోగించ సాగారు. మొత్తం ఫైనాన్స్ ని వడ్డీతో సహ కడితేనే తిరిగి బండి ఇస్తామని లేదంటే బండి ఇవ్వమని కళాకండిగా ఫైనాన్స్ వారు చెప్పడంతో ఇది గమనించిన బాధితుడు లబోదిబో మొత్తుకుంటూ టూ టౌన్ పోలీస్ స్టేషను ఆశ్రయించారు.



## ఘనంగా శ్రీరామ పట్టాభిషేకం

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి) : సీతారాముల పట్టాభిషేకంను గురువారం జిల్లా కేంద్రంలోని వేదాంత భజన మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర ప్రధాన అర్చకులు సింగరాచార్యులు, రాఘవాచార్యులు సీతమ్మను రావణాసురుడు ఎత్తుకెళ్లి లంకలో బంధించినప్పుడు సీతమ్మ పడిన కష్టాల గురించి, సీతాదేవిని వెతుక్కుంటూ రామచంద్రుడు పడిన కష్టాల గురించి, వాళ్లకు సహాయం చేసిన హనుమంతుని గురించి వచ్చిన భక్తులకు వివరించారు. రాత్రి ఉత్సవ విగ్రహాలను పుర వీధుల్లో అంగరంగ వైభవంగా శోభయాత్ర నిర్వహించారు. శోభాయాత్ర అనంతరం



దేవాలయంలో ఊంజల్ సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాచర్ల వెంకటేశ్వర్లు,కార్యదర్శి నకిరేకంటి నాగరాజ్, కోశాధికారి సామ అశోక్, శీలా శంకర్, సామ సుమన్, జక్కుల గిరి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యతండాలో ట్రాన్స్‌ఫార్మర్ పేలి వరిగడ్డివామి దగ్ధం

కారేపల్లి, ఏప్రిల్ 18 (జనంసాక్షి) : విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పేలి సమీపంలోని ఉన్న వరిగడ్డి వామి దగ్ధమైన ఘటన కారేపల్లి మండలం సూర్యతండా గురువారం చోటుచేసు కుంది. సూర్యతండా సమీపంలో వ్యవసాయబావులకు వచ్చే విద్యుత్ 5 ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. తీవ్రమైన ఎండలకు ట్రాన్స్‌ఫార్మర్ తీవ్ర ఉష్ణోగ్రతతో పేలింది. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలోని ఉన్న చెందిన మాలోత్ మునీ వరిగడ్డి వామి తోపాటు చేనులో వేసిన నీటి పైప్ లైన్, విద్యుత్ వైర్లు కాలిపోయాయి. గ్రామస్తులు స్పందించి



గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ తో మంటలను ఆర్పివేశారు. గ్రామస్తులు విద్యుత్, రెవిన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు.

## గాంధీనగర్‌లో మద్యం బాటిల్ల పట్టివేత: ఒకరిపై కేసు

కారేపల్లి, ఏప్రిల్18(జనంసాక్షి): కారేపల్లి మండలం గాంధీనగర్‌లో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపుపై కారేపల్లి పోలీసులు దాడి చేసి మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. గాంధీనగర్‌లో కల్తి సరోజా నిబంధనలు విరుద్ధంగా బెల్టు షాపు నిర్వహిస్తుంది. సమాచారం అందుకున్న కారేపల్లి పోలీసులు దాడి చేసి షాపులో ఉన్న 12 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎన్.రాజారాం తెలిపారు.

# మునుగోడు ప్రజలే నా బలం బలగం

**భువనగిరిలో చామల గెలుపు ఖాయం**

**ఉనికి కోసమే బిజెపి బీఆర్ఎస్**

**బీఆర్ఎస్ వాళ్ళు కండువాలు జేబుల్లో పెట్టుకుని తిరుగుతున్నారు**

**కేసీఆర్ కుటుంబం జైలుకు పోవడం ఖాయం**

**ఎమ్మెల్యే భువనగిరి ఎన్నికల ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



**మునుగోడు ఏప్రిల్18(జనంసాక్షి):** పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాలలో భాగంగా భువనగిరి పార్లమెంటు పరిధిలోని మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. వారితోపాటు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంఎల్ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డి,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాలలో భాగంగా భువనగిరి పార్లమెంటు పరిధిలోని మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ మునుగోడు అంటే ప్రపంచంలో తెలియని వారు లేరు. మేము ఐదుగురు అన్నదమ్ములమ్ నాకు ఒక తమ్ముడు వచ్చాడు కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణ పదేళ్ళు పాలించి అప్పుల రాష్ట్రం గా చేశారు. కేసీఆర్ కుటుంబం జైలుకు పోవడం ఖాయమన్నారు. 60ఏళ్ల కల వెయ్యి మంది విద్యార్థుల బలి దానాల తెలంగాణ తెచ్చింది కాంగ్రెస్ పార్టీ ఎంపీలదే కేసీఆర్ కాళ్ళ దగ్గర తన ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన వాళ్లా మా గురించి మాట్లాడేది. పదవుల కోసం కొట్లాడే వాళ్లం కాదు రాబోయే రోజుల్లో అభివృద్ధి పథంలో తెలంగాణ ను ముందుకు తీసుకువెలతాం ఇచ్చిన హామీలు ఆలస్యంగా అయినా ఒక్కొక్కటిగా నెరవేరుస్తం. బీ ఆర్ ఎస్ వాళ్ళు కండువాలు జేబుల్లో పెట్టుకుని తిరుగుతున్నారు. భువనగిరి పార్లమెంట్ లోబీఆర్ఎస్,బీజేపీ పార్టీ లు లేవు. మునుగోడు గడ్డ రూపురేఖలు మారుస్తా జగదీశ్వర్ రెడ్డి, బూర నర్సయ్య గౌడ్ మాటలు పట్టించుకోవద్దు వాళ్ళు వాళ్ళ ఉనికిని కాపాడుకోవడం కోసం మాట్లాడుతున్నారు ఏడు నియోజకవర్గాల్లోఎక్కువ మేజార్టీ కోసం చాలెంజ్. భువనగిరి పార్ల మెంట్ ఎన్నికల్లో ఎక్కువ మెజారిటీ వచ్చిన ఆ నియోజకవర్గానికి వంద కోట్ల నిధులు. కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోదు కాంగ్రెస్ పదేళ్ళు పరిపాలి స్తది. నేను తలుచుకుంటే బి ఆర్ ఎస్ పార్టీ మిగలదు. బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అయింది కేసీఆర్ ఖేల్ ఖతం దుకాణం బంద్ అన్నారు. మనస్ఫూర్తిగా కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం పని చేస్తా నైతిక విలువలకు కట్టుబడి ఉన్న మనిషిని నేను ఏ బాధ్యతలు ఇచ్చిన అధిష్టాన నిర్ణయం కట్టుబడి పని చేస్తాను. భువనగిరి గడ్డమీద చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి భువనగిరి గడ్డ అంటే కాంగ్రెస్ గడ్డంఅని నిరూపించాలి. సాగునీరు త్రాగునీటి సమస్యలు వచ్చిన అభివృద్ధి చేసి చూపిస్తాను. తమ్ముడు కిరణ్ కుమార్ రెడ్డిని ఒకసారి గెలిపియండి ఇద్దరం అన్నదమ్ముల లాగా కలిసిమెలిసి నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడతాము బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం దక్కాలంటే కాంగ్రెస్ ద్వారానే సాధ్యంఅభివృద్ధి కోసం ఆలోచించే మనిషిని నేను పదవుల కోసం కాదని వ్యాఖ్యానించారు. ఈకార్య క్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్,ఏఐసీసీ సెక్రటరీ రాహుల చౌదరి, టిపిసిసి అధికార ప్రతినిధి భవానీ రెడ్డి, జంంప్రకాష్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాసనేత, బాలలక్ష్మీ, నల్గొండ, భువనగిరి, సూర్యాపేట, జనగాం, రంగారెడ్డి జిల్లాల అధ్యక్షులు, మును గోడుకో ఆర్డినేటర్సంధ్యారెడ్డి, శ్రీనివాస్, జడ్పిటిసిలు, ఎంపీపీలు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, ఎంపిటిసిలు కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# టీబి రహిత గ్రామా పంచాయతీలుగా మార్చుదాం



కల్లూరు ఏప్రిల్ 18(జనం సాక్షి) జిల్లా టీబీ వ్యాధి నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు, కల్లూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నవ్య కాంత్ ఆధ్వర్యంలో కల్లూరు మండల పరిధిలోని హనుమ తండా గ్రామంలో టీబీ వ్యాధి నిర్ధారణ పరీక్షల నిర్వహణ కార్యక్రమంలో పలువురు వృద్ధులు ప్రజల నుండి, దయాబెటిక్, బిపి , ఉన్నవాళ్లు నుండి, బ్లడ్, కళ్లె నమూనాలను సేకరించారు. గురువారం కల్లూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో హనుమతండ గ్రామ ప్రజలకు టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిబి నోడల్ పర్సన్ గుండపనేని రామారావు, టిబి చికిత్స సూపర్వైజర్ వై సురేష్ మాట్లాడుతూ 2025 కల్లా టీబీ రహిత తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని, తల్లాడ ట్రీట్మెంట్ యూనిట్ పరిధిలోని కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రతి గ్రామ పంచాయతీని క్షయ వ్యాధి రహిత పంచాయతీగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు., ప్రతి గ్రామపంచాయతీలో టీబీ లక్షణాలున్న వారి నుండి కళ్లె నమూనాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నా మని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండి, స్వచ్ఛందంగా ముందుకొచ్చి, టీబీ వ్యాధి లక్షణాలున్న వారు ప్రతి ఒక్కరు కళ్లెపరీక్షలు చేయించుకోవాలి అని కోరారు.రెండు వారాలపై బడి దగ్గు,జ్వరం రావడం.రాత్రి సమయంలో చెమటలు పట్టడం.ఆకలి లేకపోవడం బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపించినట్లయితే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టీబీ వ్యాధి సోకిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార పదార్థాల గురించి వివరించారు. టీబీ వ్యాధికి సంబంధించిన మందులు, పరీక్షలు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా టీబీ వ్యాధి లక్షణాలు నివారణ చర్యలకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిబి ల్యాబ్ సూపర్వైజర్ ఆర్ సంజీవ్ కుమార్ ,పంచాయతీ సెక్రెటరీ హరీష్ , ఏఎన్ఎం నిర్మల ,పద్మ,ఆశా కార్యకర్త జ్యోతి, లక్ష్మి, జమలమ్మ, గ్రామస్తులుపాల్గొన్నారు.

# రేపు జరిగే జన జాతర భారీ బహిరంగ సభకు తరలిరండి

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం**



పినపాక, ఏప్రిల్ 18(జనం సాక్షి): మహబూబాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో రేపు జరిగే జన జాతర సభకు భారీగా ప్రజలు తరలిరావాలని కాంగ్రెస్ శ్రేణులకు ప్రజలకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం పిలుపునిచ్చారు. గురువారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేపు జరగబోయే మానుకోట జన జాతర భారీ బహిరంగ సభకు మహబూబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా తమ నామినేషన్ ను మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయంలో సమర్పిస్తున్న సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మహబూబాబాద్ జన జాతర భారీ బహిరంగ సభకు విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, గట్ల శ్రీనివాస్ రెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, టీపీవైసీ సోషల్ మీడియా కో కన్వీనర్ అచ్చా నవీన్,తిరుపతి,సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావు, కృష్ణంరాజు, బండారు సాంబశివరావు, వారా శంకర్, శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నీతి, నిజాయితీకి మారు పేరు బిజెపి..

## అవినీతి అక్రమాలకు పేరు కాంగ్రెస్,బిఆర్ఎస్

## నరేంద్రమోదీ ప్రధాని కావాలని ప్రజలు కోరుతున్నారు.,

## కొండపల్లి శ్రీధర్ రెడ్డి ,వినోద్ రావు

**కల్లూరు ఏప్రిల్ 18(జనంసాక్షి)** తెలంగాణ సాధన కొరకు సుష్మ స్వరాజ్ ప్రతిపక్ష పాత్ర ఏవిధంగా పోషించారో ప్రజలకు తెలుసు.గత అసెంబ్లీ ఎన్నికలో బిఆర్ఎస్,బిజెపి ఒక్కటేనని ,కాంగ్రెస్ చేసిన విష ప్రచారం వల్లనే వాళ్ళు లబ్ది పొందారు. ,నీతి, నిజాయితీకి పేరు బిజెపి..అవినీతి అక్రమాలకు పేరు కాంగ్రెస్, బిఆర్ఎస్ ,బిఆర్ఎస్ గడిచిపోయినా చరిత్ర. యుద్ధం కాంగ్రెస్ కు,బిజెపికి మాత్రమే. సూర్యా పేట కు,ఇబ్రహీంపట్నం, సత్తుపల్లి ఏరియాలలో జాతీయ రహదారులు ఏర్పాటు కు కృషి చేసింది నరేంద్రమోదీ. ఖమ్మం అభివృద్ధి లో కేంద్రం ఏమి చేసిందని చెప్పేందుకు బహిరంగ చర్చకు సిద్ధం అని కొండపల్లి సవాల్ విసిరారు. తాండ్ర వినోద్ రావు ను పార్లమెంట్ కు పంపించాల్సిన పరిస్థితి ప్రజలపై ఉందన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే పరిస్థితే లేదు.ప్రజలు తీసుకునే నిర్ణయం చారిత్రికం కావాలి.4 వందల సీట్లలో ఖమ్మం తప్పనిసరిగా ఉంది.ప్రజలు విజ్ఞులు. బిజెపి ని గెలిపించేందుకు కృషి చేయాలి.

**వినోద్ రావు కామెంట్స్...**

సోషల్ సర్వీస్ నుంచి ప్రజల వద్దకు చేరేలా చేరువవుతున్నాను.నరేంద్రమోదీ గత 10 ఏళ్ళుగా చేసిన అభివృద్ధి గూర్చి ప్రజలు చెప్తుంటే సంతోషంగా ఉంది.ప్రచారం బాగా జరుగుతోంది. 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో ప్రచారం జోరందుకుంది.రామరాజ్యం,సువర్ణ రాజ్యం కొరకు ఓటు వేస్తామని పబ్లిక్ చెప్తున్నారు. పారిశ్రామికంగా,అభివృద్ధి పరంగా పట్టించుకోని బిఆర్ఎస్,ఇతర పార్టీలకు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నిస్తున్నారు. నరేంద్ర మోదీ కి ఎందుకు ఓటు వేయాలి,వేయకూడదనే అంశాలను ప్రజలే నేరుగా చెప్తున్నారు.ఖమ్మం కమలం కైవసం కానుందన్నారు.ఖమ్మంలో ఇప్పటికే ప్రచారం పూర్తయ్యింది. గ్రామీణ, పట్టణాలలో ప్రచారం చేశాము. అసెంబ్లీలోకి వెళ్తున్నాం. అయోధ్య నుంచి అక్షింతలు ఉచితంగా వస్తుంటే.. దక్షిణ అయోధ్య భద్రాచలం రామాలయంలో 150 రూపాయలు చెల్లించాల్సి వస్తోంది.ఈనెల 19న రాజ్ నాథ్ సింగ్,లక్ష్మణ్, పొంగులేటి సుధాకర్ రెడ్డి, ప్రేమేందర్ రెడ్డి,ధర్మారావు నామినేషన్ కు అటెండవుతున్నారు. మధ్యాహ్నం రాజ్ నాథ్ సింగ్ ర్యాలీ, రోడ్డు షో,కార్నర్ మీటింగ్ జరగనుంది. సర్దార్ పటేల్ స్టేడియం నుంచి ఎన్టీఆర్ సర్కిల్,జడ్పి సెంటర్,మయూరి సెంటర్, పెవిలియన్ గ్రౌండ్ వరకు సాగనుంది. రాజ్ నాథ్ సింగ్ పర్యటనకు భక్తి బృందాలు ఎంతోమంది..2 వేల మంది కళాకారులు స్వచ్ఛందంగా పాల్గొననున్నారు. బిజెపి కి పెరుగుతున్న ఆదరణని చెప్తున్నారు. కమ్యూనిస్టుల కంచుకోటలోని ప్రజలు బిజెపి పార్టీలో చేరుతున్నారు.పుల్లయ్య బంజారా, వెంకటాయ పాలెం ల నుంచి చేరారు.

# నీవే నా రక్షణ -నీవే నా నిరీక్షణ..

## మొక్కలకు కూడా ప్రాణం ఉంటుంది - జగదీష్ చంద్ర బోస్..









మధిర ఆర్.సి ఏప్రిల్ 18, (జనంసాక్షి) భూతాపం పెరిగి పోతున్నది, భూగర్భ జలాలు ఎండి పోతున్నాయి, వాతావరణంలో విపరీతంగా మార్పులు సంభవించబోతున్నాయి అని, ఈ సంవత్సరం ఎండలు వడ గాడ్పులు ఎక్కువగా ఉండి జీవ కోటి ప్రాణికి ముప్పు వాటిల్లేటట్లు వుంది అని వాతావరణ శాఖ నిపుణులు సైంటిస్ట్ లు తెలియజేస్తున్నారు.ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి. ఇంటి చుట్టుప్రక్కల మొక్కలు నాటుటకు కొంచెమైనా ఖాళీ స్థలం, సిమెంట్ గచ్చు లేకుండా కనీసం ఎటు చూసిన గజం మందం స్థలం ఉండాలి.మొక్కలు మనకు ఎంతో రక్షణను ఇస్తాయి. ఎండ వేడిమి తట్టుకోవటానికి, మంచి గాలి, చల్లని నీడను ఇస్తూ మంచి వాతావరణం ఇస్తున్నాయి. అంతేకాక కొన్ని రకాల పండ్లు మనకు అందించటం ద్వారా ఎన్నో రకాలుగా మానవాళి మనుగడకు దోహద పడుతుంటాయిఇటీవల తిరుమల నుంచి తిరుపతి వచ్చే ఘాట్ రోడ్ లో ఘోరప్రమాదాన్ని నివారించినది చెట్టే. అక్కడ చెట్టులేక పోతే ఆ బస్సులోయలో పడి అందరికి ప్రమాదం జరిగి ఉండేదే. ఇలా అందరి ప్రాణాలు చెట్టు రూపంలో కాపాడటం జరిగింది. అందుకే చెట్లు నాటుదాం ప్రాణాలను కాపాడు కుందాం. నీవు చెట్టు నాటకపోయినా, నీ ప్రక్కన ఉన్న మొక్కలకు చెట్లకు నీరు అందే విధంగా చూడు. అది ఇంకుడు గుంట ఐనా, నీవు వాడుకున్న నీరైనా, ఆఖరికి బట్టలు ఉతికిన నీరైనా మొక్కకు, చెట్టుకు అందేలా చూసినా చాలు.వినరా -వినరా నరుడా.... తెలుసుకోర పామరుడా అన్నాడు సినీ కవి అలానే ఈ కాలంలో నీరు లేక సగం ఎండిపోతున్న చెట్టు (దారి వెంట) మానవ నాకు కొంచెం నిరు పోయవా అని ఆత్మను గద్దిస్తున్నట్లు ఉంటుంది. ఒక సారీ ఎండిన మొక్క వైపు చూడండి, చెట్టు మాట్లాడు తున్నట్లు ఉంటుంది అని బోటానికల్ శాస్త్రవేత్త .జగదీష్ చంద్ర బోస్ మాటలు మనకు గుర్తుకు రావాలి. మధిర లో మన ప్రజలు కొంతమంది గృహిణులు తమ ఇండ్లలో టెర్రస్ గార్డెన్ తో పాటు అందమైన పచ్చ ధనం పరి శుభ్రత ఉట్టి పడేలా మొక్కలు పెద్ద చెట్లు పెంచటం అభినందనియం. ప్రతి ఒక్కరు ఇలా చెట్లు నాటి ప్రాణావాయువును పెంచు కోవాలి అని ప్రముఖ వైద్యులు డా. కనకపుడి అనిల్ కుమార్ షేర్ ఎన్.జి.ఒ ఆశ్రమంలో మొక్కలు నాటుతూ వృక్షో వృక్షతికి స్ఫూర్తి నిచ్చినారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యం మొక్కలు పెంపకం మానవ మనుగడతో పెన వేసుకోన్నది అని, ప్రతి ఒక్కరు చెట్లు పెంపకంపై శ్రద్ధ చూపాలి అని, చెట్లు లేనిదే మనం ఉండలేము అని, పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని ప్రముఖ సోషల్ వర్కర్ సిరాజుద్దీన్ అన్నారు.అదే విధంగా వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగిని పంతంగి సంధ్య తమ ఇంటి వద్ద వంద మొక్కలతో చెట్లు పెంచుతు మొక్కలు పంచుతూ పచ్చధనం పరిశుభ్రతకు చేయూత అందిస్తున్నారు. అదేవిదంగా లంకా కరుణ లియోనాబి.ఎస్.సి నర్సింగ్ చదువుతూ మొక్కలు నాటటం మొక్కలు గురించి తెలియ పరిచటం మొక్కలు పెంపకం గురించి తోటి విద్యార్థులకు అవగాహన పరచటం ప్రజలకు చెట్లు విలువ గురించి తెలియ జేస్తున్నారు.ఏది ఏమైనా జీవ కోటి ప్రాణులు ఆయురారోగ్యాలతో ఉండి ఆయుష్ కాలం పెరగాలి, నీటి కొరత లేకుండా భూగర్భ జలాలు పెరగాలి అంటే నీటిని పొదుపుగా వాడుకుంటూ ప్రతి ఒక్కరు పర్యావరణం కాపాడు కోవటం కోసం మొక్కలు నాటాలి అని సమాజ హితం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని ప్రముఖ సామాజిక సేవకుడు (మధిర ఆశ మిత్ర )ఆరోగ్య పరివేక్ష కుడు లంకా కొండయ్య సమాజానికి ఈ సందేశం హృదయ పూర్వకంగా తెలియపరిస్తున్నారు.

# విద్యార్థులపై ఎబివిపి గుండాల దాడిని ఖండించండి

## ఏబీవీపీ దిష్టిబొమ్మ దగ్ధం




ఖమ్మం ఆర్సి.ఏప్రిల్18(జనంసాక్షి)
ఖమ్మం: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగర కేంద్రంలోని నిర్మల్ హృదయ్ హై స్కూల్ వద్ద ఏబీవీపీ దిష్టిబొమ్మ దగ్నం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ ఈరోజు అర్ధరాత్రి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో విద్యార్థులపై ఎబివిపి గుండాలు దాడికి పాల్పడ్డారు. సుమారు 100 మంది మతోన్మాద మూకలు విద్యార్థులపై దాడి చేశారు.గత రెండు రోజుల క్రితం పిడబ్ల్యూడి విద్యార్థిపై దాడి చేసిన ఎబివిపి చేయలేదని అబద్దాలు ప్రచారం చేసింది. ఎబివిపి అబద్ధాలను ఎస్ఎఫ్ఐ సాక్ష్యాలతో సహా నిరూపించింది, కావాలనే దివ్యాంగ విద్యార్థిపై దాడి చేసిందని నిరుపించడంతో విద్యార్థులలో స్థానం కోల్పోయిన ఎబివిపి మళ్ళీ దాడికి ప్లాన్ చేసి అర్ధరాత్రి హస్టల్స్ దూరి దాడికి పాల్పడింది. దాడి చేయకుండా అడ్డుకున్న యూనియన్ అధ్యక్షుడు అతీక్, ఎస్ఎఫ్ఐ యూనిట్ కార్యదర్శి కృపాజార్జీ మరియు మరో 20 మంది విద్యార్థులపై దారుణంగా భౌతిక దాడికి పాల్పడ్డారు. అమ్మాయిలను సైతం జుట్టు పట్టుకుని ఈడ్చి దాడిచేసి గాయపర్చారు. గాయాలపాలైన విద్యార్థులను అంబులెన్స్ ద్వారా హెల్త్ సెంటర్ కు తరలిస్తుంటే అంబులెన్స్ హస్పిటల్ వెళ్ళకుండా అడ్డుకోని అంబులెన్స్ లోని వారిపై దాడికి పాల్పడలని ప్రయత్నం చేశారు. సెక్యూరిటి, ఇతర విద్యార్థులను సైతం భయభ్రాంతులకు గురిచేస్తూ దాడులు చేశారు.వారికి వారే గాయాలు చేసుకోని ఎస్ఎఫ్ఐ తమపై దాడి చేసిందని అబద్ధాలు నేరేట్ చేస్తున్నారు.ప్రశాంతంగా భిన్న అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే హెచ్.సి.యు. క్యాంపస్ లో విద్వేషాలు, దాడులు చేసే సంస్కృతిని ఎబివిపి తీసుకుని వస్తుంది. వరుసగా క్యాంపస్ లో విద్యార్థుల నుండి తిరస్కరణ గురైతున్న ఎబివిపి ఎస్ఎఫ్ఐ పై దాడులు చేసి బెదిరింపులు గురిచేయాలనుకుంటుంది. ఎబివిపి దేశంలో యూనివర్శిటీలలో మీరు ఎన్ని దాడులు చేసిన నికరంగా విద్యార్థులు సమస్యలపై పోరాటం చేసేది ఎస్ఎఫ్ఐ అని,ఏబీవీపీఅత్యంత నీచంగా మహిళ విద్యార్థులపై దాడి చేశారు. నిత్యం భారతమాత జై అంటున్న ఎబివిపి మహిళలపై దాడుల చేయడమేనా మహిళలకు ఇస్తున్న గౌవరం అని పశ్నించారు. ఈ దాడిని విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు,ఖండించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ కోరుతుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షులు వంకాయల రాజు నగర ఉపాధ్యక్షులు వినోద్ మనోజ్ మహేష్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## కల్లూరు ఆర్డీవోగా రాజేంద్ర గౌడ్ బాధ్యతలు

కల్లూరు ఏప్రిల్ 18(జనం సాక్షి)
కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా ఎల్ రాజేంద్ర గౌడ్ గురువారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ పై పనిచేయడం జరిగిందని ఎన్నికల విధులలో భాగంగా కల్లూరు బదిలీపై వచ్చినట్లు తెలిపారు . ప్రస్తుతం రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికలు జరుగునున్న నేపథ్యంలో . రెవిన్యూ డివిజన్ పరిధిలో ఎన్నికల నిర్వహణ విధులపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు సంబంధించి ఎటువంటి సమస్య ఉన్న తనను నేరుగా ప్రజలు కలవచ్చని ,నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండటం జరుగుతుందని అన్నారు. సందర్భంగా రెవిన్యూ డివిజనల్ సిబ్బంది, తాసిల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్డీవో ఎల్ రాజేంద్ర గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కల్లూరు రెవిన్యూ డివిజన్ ఆర్డిఓ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఎల్ రాజేంద్ర గౌడ్ ఖమ్మం జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ ను కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.




## బీజేపీ ఎంపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్ కార్యక్రమం ను విజయవంతం చేయండి..

మధిర ఆర్.సి, ఏప్రిల్ 18. (జనంసాక్షి)
బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్ కార్యక్రమం లో శుక్రవారం ప్రతి పోలింగ్ బూత్ నుండి కార్యకర్తలు తరలిరావాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, విష్ణు వరద్ధన్ రెడ్డి లు పిలుపునిచ్చారు గురువారం బిజెపి కార్యాలయంలో మధిర అసెంబ్లీ పరిధిలో ఉన్న మండల అధ్యక్షులు,జిల్లా స్థాయి నాయకుల సమావేశంలో నాయకులు మాట్లాడుతు శుక్రవారం నామినేషన్ కార్యక్రమం లో పోలింగ్ బూత్ ల నుండి కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలనీ పిలపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, అధికారప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, వివిధ మండలాల్ల అధ్యక్షులు, పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, విరపనేని అప్పారావు, ఆలస్యం వీరప్రసాద్, నూతక్కి నరసింహారావు,సీనియర్ నాయకులు మద్దినేని వెంకటేశ్వర్లు ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి, జంపాల రవి, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కోట సికిందర్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి, పుప్పాల చంద్రమౌళి, యువమోర్చ జిల్లా కార్యదర్శి కాసిని నాగభూషణం, పట్టణ ప్రధాన కార్యదర్శి బియ్యవరపు రామకృష్ణ, కొండా గోపి, దోర్నాల రవీంద్ర, గరిడేపల్లి వేణు,మండల మరియు బూత్ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## 50 రోజుల పాటు మజ్జిగ వితరణ కార్యక్రమం

ఖమ్మంటౌన్,ఎప్రిల్18(జనంసాక్షి)



గాంధీ చౌక్ ఆంజనేయ స్వామి విగ్రహం దగ్గర వచ్చి పోయే బాటసారల కోసం మజ్జిగ స్టాల్ ను దాతల సహకారంతో ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమాన్ని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కుమారుడు నిఖిల్ చేతుల మీదుగా ప్రారంభించారు . అనంతరం వచ్చిన అతిధిని ఆలయం చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు వారి సతీమణి సామ్రాజ లక్ష్మి మరియు కమిటీ సభ్యులు అందరూ కలిసి శాలువతో సత్కరించి బాబా ప్రతిభను బహుకరించారు . నేటి నుండి 50 రోజులపాటు కొనసాగుతుందని పేర్కొన్నారు . ప్రతిరోజు 1200 మందికి మజ్జిగ వితరణ జరుగుతుందని అన్నారు .

## స్పోర్ట్స్ టిషర్ట్స్ పంపిణీ చేసిన ఎన్నారై దంపతులు

ఆళ్లపల్లి ఏప్రిల్ 18 (జనం సాక్షి)
మండల పరిధిలోని మర్కోడు కాంప్లెక్స్ ఎంపీపీ ఎస్ చంద్రపురం పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు కారేపల్లి నివాసి ( ఎన్నారై) బానోత్ వంశీకృష్ణ ,దివ్య దంపతుల కుమార్తె మౌక్తిక నైరా మొదటి పుట్టినరోజు సందర్భంగా స్పోర్ట్స్ టీషర్టులను ఎంఈఓ పెండకట్ల కృష్ణయ్య చేతుల మీద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మర్కోడ్ కాంప్లెక్స్ హెచ్ఎం బాబూలాల్ ,ఆళ్లపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం శాంతారావు, ఎంపీపీ ఎస్ హెచ్ఎం బుక్య రమేష్, కర్నేగూడేం మ సురేష్, ఎం పి పి ఎస్ చంద్రపురం ఆంగోత్ రమేష్ విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# నిత్యవసర ధరలకు అనుగుణంగా వేతనాలు

## పెంచాలని మార్బుల్ హమాలీల నిరసన




ఖమ్మం అర్బన్, ఏప్రిల్18(జనంసాక్షి)
ఖమ్మం నగరంలో గ్రానైట్ మార్బుల్ షాపుల్లో పని చేస్తున్న హమాలీ కార్మికుల యొక్క కూలి రేట్లు పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా తమ యొక్క వేతనాలు పెంచాలని రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే వేతన ఒప్పందం చేయాలని కోరుతూ అనేక దఫాలుగా యాజమాన్యాలతో చర్చలు జరిపి చర్చల విఫలం కావడంతో హమాలి కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్న సందర్భంగా గురువారం ఖమ్మం నగరంలో బైపాస్ రోడ్ లో మార్బుల్ హమాలి లతో నిరసన వ్యక్తం చేశారు అనంతరం ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాస్ లి పాల్గొని ప్రసంగిస్తూ యాజమాన్యాలు తమ వైఖరిని మాని కార్మికుల్ని ఆదుకోవాలని పెరుగుతున్న నిత్యవసరాలు అనుకూలంగా తమ కూలి రేట్లు పెంచాలని కోరుతున్న యాజమాన్యాలు మాత్రం నిమ్మకు నీరుతున్నట్లుగా వ్యవహరించడం చాలా విషాదకరమని వారు అన్నారు ఆరుగాలం పనిచేస్తున్న హమాలి కార్మికుల పట్ల ఇంతటి నిర్లక్ష్యం సరియైనది కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా యాజమాన్యాలు తక్షణమే వేతన ఒప్పందం చేసుకోవాలని లేని పక్షంలో జిల్లా అధికారులు జొక్యం చెసుకొని పరిష్కారం చెయ్యాలని వారు అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు ఎగుమతులు దిగుమతులు చేస్తూ మిల్లు కారా?నాలు కర్మాగారాలు షాపుల్లో సిమెంటు ఐరన్ తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు చట్టబద్ధమైన హక్కుల లేకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పనిచేస్తున్న ప్రదేశాల్లో ప్రమాదాలు జరిగితే యాజమాన్యాల సహకారంతో కొంత ఆర్థిక సహకారం స్తున్నారే తప్ప ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు లేకపోవడం వల్ల హార్దికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు ఆరోపించారు. ఎగుమతులు దిగుమతులు చేసే హమాలీ కార్మికులకు తక్షణమే పని భద్రతతో కూడిన సమగ్ర సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని 65 ఏళ్ల నిండిన కార్మికులకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమాల్లో తిరుపయ్య దాసు నాగరాజు సతీష్ శోభన్ జయరాజు రంజాన్ కృష్ణ రామరాజు స్వామి శ్రీను బజార్ రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి రథోత్సవము..



చింతపల్లి ఏప్రిల్ 18 (జనంసాక్షి): చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ సీతారామచంద్ర స్వామి రథోత్సవము ఘనంగా నిర్వహించారు...జాతర ఉత్సవాల్లో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, వేణుగోపాల్ స్వామి గుడి చైర్మన్ ,ఉత్సవ కమిటీ అధ్యక్షులు అంగిరేకుల. గోపాల్ లక్ష్మమ్మ,, వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఊరే .లక్ష్మణ్, ఆలయ ధర్మకర్తలు ,యువసేన యూత్ అసోసియేషన్ అధ్యక్షులు . మల్లోజు. జగన్ చారి, శ్రీ హనుమాన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు పోలేపల్లి. నరేష్ ,శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గొట్టే .పర్వతాలు, మాజీ సర్పంచ్ విజయ గోవర్ధన్ , తదితరులు పాల్గొన్నారు..

## మండల సర్వసభ్య సమావేశం..



చింతపల్లి ఏప్రిల్ 18 (జనంసాక్షి): చింతపల్లి మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ మండల సర్వసభ్య సమావేశానికి అధ్యక్షతన నిర్వహించారు., ఈ సమావేశంలో అధికారులు ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి పాటుపడాలని కోరారు.. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ యాదయ్య గౌడ్ , ఎంపీడీవో సి సుజాత,తహసీల్దార్, పి విజయ కుమార్,పిఎసిఎస్ చైర్మన్ లింగం పల్లి వెంకటయ్య, జడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామికి రథం కానుకగా అందజేసిన మర్రి గురువయ్య అనిత దంపతులు

### రథం అందజేతపై హర్షం వ్యక్తం చేసిన భక్తజనం

ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 18 (జనంసాక్షి):
పల్లెర్ల గ్రామంలో గుడిబండ ఆవరణలో ఉన్న వేణుగోపాల స్వామి వారికి శ్రీరామనవమి సందర్భంగా రథం కానుకగా అందజేసిన మర్రి గురువయ్య అనిత దంపతులు వేద పండితులు అర్చకులు రథం ప్రారంభోత్సవం వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా సీతారాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు రథం ప్రారంభోత్సవం అనంతరం సీతారాముల వారిని రథంపై గ్రామ వీధుల్లో ఊరేగించారు ఈ సందర్భంగా మర్రి గురువయ్య అనిత దంపతులు మాట్లాడుతూ వేణుగోపాల స్వామి వారికి రథం కానుక ఇవ్వడం గది నిర్మాణం ఏర్పాటు చేయడం నా అదృష్టం రేపటి భవిష్యత్తులో గ్రామంలో ఉన్న ఆలయాల అభివృద్ధికి దైవ భక్తితో నాకు తోచినంత సహాయం అందజేస్తానని అన్నారు అనంతరం రథం మరియు గది తాళాలు గ్రామ ప్రజల సమక్షంలో పెద్దలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నరేందర్ గుప్తా మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి మాజీ వార్డు మెంబర్లు అఖిల పక్ష నాయకులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## తిరగబడ్డ పులిబిడ్డ సామాజిక గీతాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క




మర్రిగూడ, ఏప్రిల్ 18, జనంసాక్షి:
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి పాటను గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరగబడ్డ పులిబిడ్డ సబ్బండ వర్గాలకు బహుజన రాజ్యం కోసం భారత రాజ్యాంగాన్ని నిర్మించి అందరికీ స్వేచ్ఛ సమానత్వాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ పై ఇలాంటి పాటలు చిత్రీకరించడం గాయకుడు చేల్లం పాండురంగారావు మహనీయుని పాటలను ప్రజల ముందుకు తీసుకురావడం అభినందనీయమన్నా, వెలివాడలో పుట్టిన అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి గా వెలుగొంది అణగారిన జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నతమైన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన రూపొందించిన రాజ్యాంగం వల్ల పంచాయతీ నుంచి పార్లమెంటు దాకా చట్టసభల్లో అందరికీ అవకాశాలతో పాటు సమాన న్యాయం అంటరానితనం రూపుమాపడం కోసం తన కుటుంబాన్ని పక్కనపెట్టి రాజ్యాంగం రచన కోసం ఆయన చేసిన కృషి అమోహమని ఆయన ఆసియా సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడని ఆయన చూపిన మార్గంలో అందరూ నడవాలని ఆయన ఆశించినట్టుగా జ్ఞానాన్ని సంపాదించి చైతన్యవంతమైన సమాజంగా ముందుకు సాగాలని ఆయన అడుగుజాడల్లో ప్రభుత్వం నడుస్తూ పేద బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తుందని అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు శక్తి అని ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంబేద్కర్ గారికి నివాళులర్పించా, పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు అంబేద్కర్ గారి పాటలతో పాటు సమాజ మార్పు కోసం మరెన్నో చైతన్యవంతమైన పాటలను ముందుకు తీసుకొచ్చి సమాజ మార్పు కోసం తన వంతుగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నార, సమాజంలో సమాజ స్పృహ కలిగి ఇలాంటి వారు ముందుకొచ్చి సేవా కార్యక్రమాలు నిర్వహించడం గతంలో 10వ తరగతి విద్యార్థులు కూడా మంచి ఫలితాల కోసం స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయమని భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఈ యొక్క పాటను రచించిన అమరజీవి నిస్సార్ గారు రచన ద్వారా వచ్చిన పాటను సమాజానికి పరిచయం చేయడం పాండురంగ రావు గారిని అభినందించదగ్గ విషయమని ఆయన అన్నారు, ఈరోజు కుల మత బేధం లేకుండా మనందరి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు ఆదర్శమూర్తి తిరగబడ్డ పులిబిడ్డ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా కార్యదర్శి ప్రజా నాయకులు చేల్లం పాండురంగారావు సిడబ్ల్యుసి మెంబర్ మీద భాస్కర్ గుండాల అజయ్ కుమార్ కొట్టం శ్రీనివాస్ చేల్లం చింటూ తదితరులు పాల్గొన్నా, తిరగబడ్డ పులిబిడ్డ సామాజిక గీతం పూర్తి పాటను త్వరలో వీడియో రూపంలో మీ ముందుకు తీసుకురావడం జరుగుతుందని పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు తెలిపారు.

## రెండు సుప్రీం తీర్పులు పాలకులకు చెంపపెట్టు

**ఎన్నికల బాండ్లు, వివి పాట్ల అంశాలు..**

**ఈ డి, సి బిఐ విషయాలు.. - కేంద్రం తీరుకు నిదర్శనాలు**

**ప్రముఖ విద్యావేత్త,న్యాయనిపుణులు మహమ్మద్ అసద్**



**ఖమ్మం జిల్లా బ్యూరో, ఏప్రిల్ 18 (జనంసాక్షి):**
ఇటీవల దేశంలోనే స్వతంత్ర సంస్థల పాత్ర ల గురించి , ప్రజాస్వామ్యం మనుగడ గురించి , దేశంలో పెరుగుతున్న నియంతృత్వ పోకడలు , చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలు .ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో దేశంలోని అత్యున్నత న్యాయస్థానం ( సుప్రీం కోర్టు) ఇచ్చినా రెండు సుప్రీం తీర్పులు మన పాలకులకు చెంపపెట్టు అని ఒక విద్యావేత్త , న్యాయనిపుణులు మహమ్మద్ అసద్ తన అభిప్రాయాన్ని ప్రకటిస్తూ.సమ కాలిన సామాజిక , రాజకీయ , ఆర్థిక , మౌలిక సమస్యలపై మాట్లాడారు. దశాబ్ద కాలంగా పెరిగిన నిరుద్యోగం , నిత్యవసర వస్తువుల ధరలు , దేశ సంపద కొందరి జేబు లలో చేరడం, పేదరికం పెరగడం , అంతులేని అసమానతలు చోటు చేసు కోవడం .. ప్రశ్నించిన వారిని దేశ ద్రోహులుగా చిత్రీకరించడం, పరమత అసహనం చెలరేగటం.. గత దశాబ్ద కాలంగా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి కారణమన్నారు. రైతుల ఆందోళన , రైతుల చట్టా లు , సీఏ ఏ అమలు చేయబోవడం , మణిపూర్ మంటలు , ఆర్టికల్ 370 రద్దు ... హిందుత్వవాదం పై పార్టీ ఆలోచనలు, ప్రకటనలు .. మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయడం వారి లక్ష్యం గా ఉందని ఆన్నారు.ఈ డి , సిబిఐ వంటివి ప్రతిపక్ష నాయకుల పై దాడులు చేయడానికి ,వారిని అరెస్టు చేసి , జైల్లో పడేయాడానికి తప్ప మరే పని లేదూ.. స్వతంత్రంగా పనిచేయాల్సిన ఎన్నికల సంఘం సైతం కేంద్రంలోని బిజెపి ఆదేశాల మేరకు పనిచేస్తోందన్నారు. తాను మాత్రమే కాకుండా దేశంలోనే ప్రజాస్వామ్యవాదులు మేధావులు ఈ విషయాలపై వ్యక్తం చేస్తున్న ఆందోళన ఒక ఎత్తుగా ఉంటే.. మన దేశంలోని పరిస్థితులపై పాశ్చాత్య దేశాలు కూడా స్పందిస్తున్న తీరు ... మన ప్రజాస్వామ్యాన్ని విఘాతంగా పాలకుల తీరు తెన్నులు ఉన్నాయనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయన్నారు. ఉదాహరణకు ఎలక్షన్ బాండ్లు ... ఇందులో ఎలాంటి పారదర్శకత లేదని పైగా ఇది “ రాజ్యాంగ వ్యతిరేకమని.. “ మన దేశ ఉన్నత న్యాయస్థానం స్పష్టంగా పేర్కొన్నప్పటికీ కేంద్ర లోని బిజెపి ప్రభుత్వ పెద్దలు కాదని అనడం వారి ఉద్దేశాలు, చిత్త శుద్ధి ఏ విధంగా ఉన్నాయే మనం గమనించ వచ్చని మొహమ్మద్ అసద్ వివరించారు. “ ప్రాథమిక హక్కుల ఆర్టికల్ 19 (1)( ఎ ) నూ అనుసరించి... ఈ పథకం సమాచార హక్కును ఉల్లంఘిస్తోందని ఇది రాజ్యాంగ విరుద్ధం “ అని పేర్కొంది.” “ “విరాళాలు ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం తగదు. బ్లాక్ మని నిర్మూలనకు ఎలక్ట్రో బాండ్స్ ఒక్కటే మార్గం కాదూ , రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వడం క్విడ్ ప్రో కో నే.. “ అలాగే ఈ వీ ఎం, వీవీ ప్యాట్ స్లిప్స్ కూ సంబంధించి... ఓట్ల లెక్కింపులో తేడాలు ఉన్నాయని దాఖలైన పిటిషన్ పై సుప్రీం... తమ స్పందన తెలుపాలని కేంద్ర ఎన్నికలసంఘానికి, కేంద్ర ప్రభుత్వానికి ఆదేశించిందని అసద్ చెబుతూ... ఈ మధ్య కాలంలో చండీ ఘడ్ మేయర్ ఎన్నికలలో... మొత్తం 35 మంది సభ్యులలో ఆప్, కాంగ్రెస్ కూటమి కీ మెజార్టీ ఉండగా , సునాయాసంగా మేయర్ పీఠంనూ దక్కించుకొని అవకాశం ఉన్న సమయంలో విపక్షానికి చెందిన బిజెపి అభ్యర్థి మేయర్ కావడం ... వెనుక ఏమి జరిగిందో సీసీ కెమెరా సాక్షిగా బయటపడటం.. అందరికీ తెలిసిందే. ఇక్కడ మరోసారి గతంలో వలే బ్యాలెట్ పద్ధతిలో ఎన్నిక జరిగితే , తిరిగి గెలుపొందే విధంగా బిజెపి వ్యూహాన్ని అమలు కాకుండా సుప్రీంకోర్టు .. ఆప్ కాంగ్రెస్ కూటమి అభ్యర్థి నీ మేయర్ గా ప్రకటిస్తూ.. బిజెపి అభ్యర్థి మేయర్ ఎన్నిక కొట్టివేసింది. మొదటిది.. ఎన్నికల బాండ్ , రెండవది మేయర్ ఎన్నికల ప్రకటన విషయంలో సుప్రీం తీర్పు మరోసారి ప్రజాస్వామ్యం , కోర్టుల పట్ల విశ్వాసాన్ని ప్రోదీ జేసింది. అదేవిధంగా ఈవీఎం , వివి పాట్స్ విషయంలో కూడా సుప్రీంకోర్టు.. విపక్షాలు, ప్రజలు ఆశిస్సుస్తున్నట్లు... తీర్పువచ్చే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

# గడప గడపకు మోదీ అభివృద్ధి పనులు..



చింతపల్లి ఏప్రిల్ 18(జనంసాక్షి) కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్లి ప్రజలకు తెలియజేస్తున్నా మని చింతపల్లి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అన్నారు..చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామంలో 42,43, బూత్ లో శిరమోని రాజు, దుగ్యాల సంతోష్ , ఆధ్వర్యం లో ఇంటి ఇంటికి బీజేపి ప్రచారం ఘనంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి కరపత్రాలను పంచిపెట్టారు. ఈ ప్రచారంలో కోఆర్డినేటర్ బీజేపీ మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ పాల్గొన్ని ఆయన మాట్లాడుతూ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు . దేశంలో నరేంద్ర మోడీ సర్కార్నిరుపేదల కోసం మరో 5 సంవత్సరాలు ఉచిత రేషన్ ప్రకటించిన ఘనత నరేంద్ర మోడీ గారిది అని ఇంటింటి కి ప్రచారం ఓటర్ మహాశయులకు వివరించారు . ఈ కార్యక్రమం లో స్థానిక సీనియర్ నాయకులు జల్లల అంజయ్య,బత్తుల వెంకటయ్య,అనిల్ యాదవ్,రాజు తదతరులు పాల్గొన్నారు..

# ఉపాధి హామీ కూలీలు జాగ్రత్తలు వహించాలి





అనంతగిరి,జనంసాక్షి : త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పాలవరం,పాలవరం తండా,చనుపల్లి గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీ లకు డాక్టర్ లక్ష్మీప్రసన్న ఆదేశాల మేరకు గురు వారం వడదెబ్బలక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆయా గ్రామాల ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఉదయం 10 గంటల లోపు సాయంత్రం 4 గంటల తరువాత బయటకు వెళ్ళాలని వారు సూచించారు. ఎండలో పనిచేయడం వల్ల శరీరంలో చెమట ద్వారా డిహైడ్రేషన్ జరుగుతుందని,తద్వారా వడదెబ్బ తగిలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. చెమట పట్టక పోవడం,శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణకు పుట్టడం,మగతగా ఉండడం,పిట్ రావడం,పాక్షికంగా అపస్మారక స్థితిలోకి వెళ్ళడం ఇవన్నీ వడదెబ్బ లక్షణాలని తెలియజేశారు. తరుచుగా మంచినీళ్ల త్రాగడం,మజ్జిగ,నిమ్మ రసం,కొబ్బరి నీళ్లు,పండ్ల రసాలు తీసుకోవాలని సూచించడం జరిగింది. అత్యవసర పరిస్థితుల్లో బయటికీ వెళితే,కాళ్ళకు చెప్పులు ధరించడం, టోపి,గొడుగు,తేలిక పాటి తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. రోడ్ల పై దొరికే పానీయాలు తీసుకోకూడదని కోరారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచా యతీ, అంగన్వాడీ టీచర్లు,ఆశ కార్యకర్తలు, పోస్ట్ ఆఫీస్,ఫీల్డ్ అసిస్టెంట్లు,రేషన్ డీలర్స్ వద్ద ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మావతి,ఆశ వర్కర్లు సైదమ్మ, ఉమా, సుజాత, పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్,రజిత,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ కీలక నేత మృతి

**రోడ్డు ప్రమాదంలో మరణించిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సందినేని జనార్ధన్ రావు భౌతికకాయం వద్ద ప్రముఖుల నివాళి**



నల్గొండటౌన్, ఏప్రిల్ 18(జనంసాక్షి) అశ్రునయనాలతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బంధువులు స్నేహితులు అభిమానుల కడపటి వీడ్కోలు. తమ అభిమాన నాయకుడిని కడసారి చూసుకోవడానికి వందలాదిగా తరలివచ్చి శ్రద్ధాంజలి ఘటించిన కార్యకర్తలు ప్రజలు. ఐటీ టవర్ వద్ద గల శాంతి ధామంలో మధ్యాహ్నం ఒంటిగంటకు అంత్యక్రియలు పూర్తి నిన్న మిర్యాలగూడ బైపాస్ రోడ్డులో సినీ నటుడు రఘుబాబు కారు వెనుక నుండి బలంగా తగలడంతో అక్కడికక్కడే మరణించిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సంధినేని జనార్దన్ రావు అంత్యక్రియలు ఈమధ్యాహ్నం ఐటి టవర్ వద్ద గల శాంతి ధామంలో నిర్వహించారు. వందలాదిగా తరలి వచ్చిన పార్టీ నాయకులు స్నేహితులు కుటుంబ సభ్యులు బంధువులు అభిమానుల అశ్రునయనాల మధ్యన జనార్దన్ రావు కుమారుడు సంధినేని భరత్ కుమార్ చితికి నిప్పు అంటించి అంత్యక్రియలు పూర్తి చేశారు. మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి స్వయంగా పాడేమోసి వారి అంతిమయాత్ర లో పాల్గొన్నారు. అంతకుముందు శాసనమండలి చైర్మన్గు గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్లగొండ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, జనార్దన్ రావు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి సంధినేని జనార్దన్ రావు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్య వచనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్లాడుతూ జనార్దన్ రావు మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని గొప్ప నాయకుడిని కోల్పోయమని పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తిఅని, పార్టీ ఏ పని అప్పగించిన సమర్థవంతంగా నిర్వహించే వారని పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని.. తెలియజేశారు. అంతకు ముందు ఉదయం కంచర్ల కృష్ణారెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి జనార్దన్ రావు నివాసంలో వారిభౌతిక దేహాన్ని సందర్శించారు ఉబికి వస్తున్న కన్నీరును ఆపుకోలేక కొద్ది గంటల క్రితం ముందు వరకు తనతో ఉండి తనతో మాట్లాడిన జనార్దన్ రావు తీవ్ర గాయాలతో విగతజీవుడు గా కనిపించడంతోతీవ్ర దిగ్భ్రమకు లోనై చలించి పోయారు. హృదయ విదారకంగా రోదిస్తున్న కుటుంబ సభ్యులను బంధువులను ఓదార్చలేక స్థాణు వులైనారు తనకు అత్యంత సన్నిహితుడు సోదర తుల్యుడైన జనార్దన్ రావు మృతిని జీర్ణించు కోలేకపోతున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు పట్టణ ప్రముఖులు, బంధువులు స్నేహితులు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శికు ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ శాసనమండలి చైర్మన్



నల్గొండటౌన్, ఏప్రిల్ 18(జనంసాక్షి) నల్గొండ పట్టణ శివారులో రోడ్డు ప్రమాదంలో మరణించిన బి.ఆర్.యస్ పార్టీ నల్గొండ పట్టణ జనరల్ సెక్రెటరీ సాధినేని జనార్ధన్ రావు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి,బిఆర్స్ పార్టీ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ మందాడి సైదిరెడ్డి ,కనగల్ జడ్పిటీసీ చిట్ల వెంకటేశం ,బిఆర్యస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు ,గోపాల్ రెడ్డి ,కొండూరు సత్యనారాయణ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహాల ప్రతిష్ఠపన కరపత్రం విడుదల చేసిన దేవాలయాల అభివృద్ధి కమిటీ సభ్యులు

ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 18 (జనంసాక్షి)
కూరెళ్ల గ్రామంలో దేవాలయాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విగ్రహాల ప్రతిష్ఠపన కరపత్రం విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాకతీయ కాలంనాటి ప్రాచీన శివాలయం రామాలయం దేవాలయంలో విగ్రహాల ప్రతిష్ఠపన ధ్వజస్తంభములు నవగ్రహ విగ్రహాలు ప్రతిష్ఠపన చేయడం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భాషబోయిన ఉప్పలయ్య భాషబోయిన పాపయ్య గుండా బాలాజీ మోతె యాదగిరి రెడ్డి ఎరుకల స్వామి భాషబోయిన సత్యనారాయణ కూరెళ్ల రమేష్ భాషబోయిన రాములు గుండ భద్రయ్య కందులసంతోష్ సుదగాని శ్రీహరి వేముల బిక్షం మారుపాక ముత్తయ్య గడ్డం అశోక్ దొంతర బోయిన వెంకటేష్ మరి పెల్లి రాములు మారు పాక మల్లేష్ భాష బోయిన ఎల్లయ్య బోయిన పెద్దలు సుదగాని రమేష్ భాష బోయిన ఐలయ్య నెమ్మని బిక్షం బెజ్జంకి బిక్షం జంజిరాల సోమయ్య గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# రామకోటిస్తూ స్తూప దేవాలయంలో వైభవంగా గీత జ్ఞాన యజ్ఞం

నల్లగొండటౌన్, ఏప్రిల్ 18(జనంసాక్షి)
బీట్ మార్కెట్ లోనిరామకోటి స్తూప దేవాలయంలో గురువారం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో వేద మంత్రాలు నడుమ గీతా యజ్ఞం నిర్వహించి అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కన్వీనర్ పారేపల్లి శ్రీనివాస్, తేలుకుంట్ల శ్రీనివాస్, యామ మురళి,బండారి వెంకటేశ్వర్లు, సోమవరపు రాజేశ్వరరావు, గుడిపాటి సత్యనారాయణ,బండారు వెంకన్న, వనమా మనోహర్, నాల వెంకటేశ్వర్లు,మేడం విశ్వ ప్రసాద్ ట్రస్ట్ సభ్యులు భక్తులు దాతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా వీర హనుమాన్ విజయ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



నల్గొండటౌన్, ఏప్రిల్ 18 (జనంసాక్షి) నల్లగొండ పట్టణంలో ఈనెల 23వ తేదీన జరిగేటటువంటి వీర హనుమాన్ విజయ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. రవీంద్ర నగర్ లో ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో మహిళల కోలాట బృందాల చేత పోస్టల్ ఆవిష్కరణ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బజరంగ్దళ్ తెలంగాణ ప్రాంత కన్వీనర్ కన్నబోయిన వెంకట్ మరియు మాస్టర్ తోగోటి రమేష్ చారి మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిరం పూర్తి చేసుకున్న తర్వాత ఈ నెల 23 వతేది మంగళవారం మధ్యాహ్నం పాత బస్తి హనుమాన్ నగర్ నుండి జరిగేటటువంటి వీర హనుమాన్ శోభాయాత్రలో పట్టణంలోని మహిళలు మరియు రాజకీయాలకు అతీతంగా కులాలకు అతీతంగా హిందువులు అందరు అధిక సంఖ్యలో పాల్గొనాలని పట్టణ ప్రజలను కోరారు. ఈ శోభ యాత్రలో చిన్నారులతోటి హనుమాన్, రాముడు, వేషధారణలో చిన్నారులను తీసుకురావలసిందిగా కోరారు. వీర హనుమాన్ పోస్టల్ ఆవిష్కరణ కార్యక్రమంలో కోలాటం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శభాష్ సాధిక

**-బీఎస్సీ ఎమ్మెల్టి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ..**
**-ఆది నుంచి యూనివర్సిటీ వరకు సర్కారు చదువు..**

ఖమ్మం రూరల్,ఏప్రిల్: 18 (జనం సాక్షి) నిరుపేద కుటుంబానికి చెందిన సాధిక యూనివర్సిటీ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మరో సారి తన సత్తా చాటింది.



మండలంలో నాయుడుపేట ఇందిరమ్మ కాలనీకి చెందిన మద్దెల సాధిక గురువారం కాళోజి యూనివర్సిటీ విడుదల చేసిన బిఎస్సి ఎమ్మెల్టీ ఫలితాలు ఉత్తీర్ణత సాధించింది. ప్రాథమిక విద్యను మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలం కొత్తూరులో పూర్తి చేయడం జరిగింది. అనంతరం ఆరవ తరగతి నుంచి పదో తరగతి వరకు మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యను అభ్యసించింది. పదవ తరగతిలో 8.5 ఉత్తీర్ణత సాధించిన పిమ్మట ఇంటర్ ఎమ్మెల్టి ఖమ్మం త్రి టౌన్ లోని బాలిక కళాశాల పూర్తి చేసింది. ఇంటర్ సెకండియర్ లో ఎమ్మెల్సీ మార్కులు గాను 934 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకును సొంతం చేసుకోవడం జరిగింది. అనంతరం బీఎస్సీ ఎమ్మెల్సీ కాకతీయ మెడికల్ కళాశాల వరంగల్ లో సీట్ కైవం చేసుకొని మూడు సంవత్సరాల కోర్సు పూర్తి అనంతరం 18వ తేదీన కాళోజీ యూనివర్సిటీ విడుదల చేసిన ఫలితాలు ఫస్ట్ క్లాస్ సాధించి మరో మారు తన సత్తా చాటింది. ఆది నుంచి నేటి వరకు సర్కార్ పాఠశాల కళాశాలలో చదివిన సాధిక చదువుల తల్లిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటుంది. యూనివర్సిటీ ఫస్ట్ క్లాస్ సాధించటం పట్ల కుటుంబ సభ్యులు స్నేహితులు అభినందనలు తెలిపారు.



## ఉపాధిహామీ చట్టాన్ని కాపాడుకుందాం..

ఖమ్మం రూరల్, ఏప్రిల్:18 (జనంసాక్షి )
ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధిహామీ చట్టాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రద్దుచేయాలని కుట్రచేస్తుందని ఉపాధిహామీ చట్టాన్ని కాపాడుకునేందుకు పోరాటం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుప్రతాపనేని వెంకటేశ్వర్లు అన్నారు.మండల పరిధిలోని తెల్దారుపల్లిలో ఉపాధిహామీ పని ప్రదేశాలను సందర్శించి కూలీల సమస్యలను అడిగితెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రతాపనేని వెంకటేశ్వర్లు మాట్లాడారు.ఉపాధిహామీ చట్టానికి నిధులు అరకొరగా కేటాయిస్తూ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు.పనిప్రదేశంలో కూలీలకు మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.కూలీలకు రోజుకు రూ.600లుచెల్లించాలని, సంవత్సరానికి 200ల రోజుల పాటు పని దినాలు కల్పించాలన్నారు.పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు.కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి వడ్లముడి నాగేశ్వరరావు,నాయకులు వెంకన్న, ఉష, ముత్తయ్య, సుమతి, అనసూర్య, లక్ష్మీ,నర్సయ్య,నాగలక్ష్మీ,లింగయ్య పాల్గొన్నారు.

## కోదండరామునికి ఘనంగా పట్టాభిషేకం

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలనీ నందు కొలువు దీరిన శ్రీ విజయాంజనెయ స్వామి వారి ఆలయంలో గురువారం సీతారాముల పట్టాభిషేకం ఘనంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు మరింగంటి వరదాచార్యులు సీతారాములకు పంచామృత అభిషేకం నిర్వహించి, ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అలంకరణ చేశారు.తదుపరి సహస్ర నామార్చన చేసి సీతారాముల పట్టాభిషేక క్రతువు నిర్వహించారు.భక్తుల రామ నామ స్మరణతో దేవాలయం మారు మ్రోగింది.ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు, మరింగంటి శ్రీదేవి, ముడుంబై సారిక,ఆలయ ట్రస్టీ ఛైర్మెన్ కొప్పుల కరుణాకర్ రెడ్డి, పద్మ, ఆదినారాయణ, పద్మ, వెన్న శ్రీనివాస రెడ్డి, కవిత,మాధవి,శ్రీదేవి,రజిత,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



### మండలంలో బెల్టు షాపులతో

# బెంబేలెత్తిస్తున్న వైన్ షాపులు..



**- పేదవాడు జేబుకు చిల్లు పేడుతున్న పట్టించుకోని అధికారులు..**
**- ఒక సీసా ధరపై అధికంగా 40 నుంచి 70 రూపాయల వరకు వసూల్..**



పినపాక, ఏప్రిల్ 18(జనం సాక్షి): పినపాక మండల వ్యాప్తంగా నెలకొన్న బెల్టు షాపుల్లోని విక్రయాల్లో పేదవాడి జేబుకు చిల్లు పడుతుంది. పినపాక మండలంలో సిండికేట్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వెలిగిపోతుంది. ఒక క్వార్టర్ కు 20 నుంచి 30 రూపాయలు, ఆఫ్ బాటిల్ కు 40 నుంచి 50 రూపాయలు, ఫుల్ బాటిల్ కు 60 నుంచి 80 రూపాయలు, బీరుకు 20 నుంచి 50 రూపాయలు ఎమ్మార్పీ కంటే అదనంగా వసూలు చేస్తు బెల్ట్ షాపులకు మద్యం విక్రయిస్తారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి వైన్ షాపులు నిర్వహించిన వారిపై ఎక్సైజ్ శాఖ అధికారులు ఫైన్ విధించడంతో పాటు వైన్ షాపులను సీజ్ చేసే అధికారం ఉంటుంది. కానీ నియంత్రించాల్సిన ఎక్సైజ్ అధికారులే సిండికేట్ దందాకు అండగా ఉన్నారనే విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. వైన్స్ షాపుల నుండి భారీగా ముడుపులు ముట్టడంతో సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధనార్జనే ధ్యేయంగా వైన్స్ యజమానులు సులువుగా ఎక్కువ లాభాలను అర్జించేందుకు సిండికెటుగా మారి చక్రం తిప్పుతున్నారు. ఎక్సైజ్ అధికారుల అండదండలతో సిండికేట్ దందాకు తెరలేపి గ్రామాలలో బెల్ట్ షాపులను పెంచి పోషిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**బెల్ట్ షాపులతో జేబులు గుల్ల చేస్తున్న సిండి" కేటుగాళ్లు":**
మండల పరిధిలోని .300 బెల్ట్ షాపులు ఉన్నాయి. బెల్టు షాపులకు మద్యం తరలించేందుకు మాత్రమే ప్రత్యేకంగా ఉదయం 9గంటల నుండే షాప్ ని తీస్తారని తెలుస్తుంది.మండలంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వైన్స్ యజమానులు యదేచ్చగా మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం నుండి మద్యం దుకాణాలు దక్కించుకున్న వారు ఎవరైనా సరే ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం మాత్రమే వైన్స్ షాపులలో మద్యం విక్రయించాల్సి ఉంటుంది. కానీ పినపాక మండలంలో వైన్స్ యజమానులు మాత్రం అలాంటి నిబంధనలు పాటించడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి.ఎక్సైజ్ అధికారులు మద్యం వ్యాపారస్తులను పట్టించుకోకుండా ఉండటంతో గ్రామాల్లో 24 గంటలు యేదేచ్చగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. ఏ సందర్భం వచ్చిన బెల్ట్ షాపులు యువత, సామాన్య ప్రజలకు అడ్డాలుగా మారుతున్నాయని, దీంతో యువత ,సామాన్య ప్రజలు మద్యానికి బానిసై మద్యం మత్తులో ఏం చేస్తున్నారోవారికే తెలియని పరిస్థితి నెలకొందని, ఏ సమయంలో ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోనని కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. వైన్స్ షాప్ యజమానులు, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా ఉన్నతాధికారులైన స్పందించి మండల పరిధిలో బెల్ట్ షాప్ లపై చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించి వైన్ షాపులు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఘనంగా రథోత్సవం ఊరేగింపు



కొండమల్లేపల్లి ఏప్రిల్ 18జనం సాక్షి :
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శ్రీ సీతారామ చంద్రమౌళీశ్వర దేవాలయ శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా మూడవరోజు గురువారం పాత ఊరు అభయాంజనేయస్వామి దేవాలయం నుండి రథోత్సవంను ప్రారంభించి పట్టణంలోని పురవీధుల గుండా భాజా భజంత్రీలు, కోలాట నృత్యాలు, భక్తుల కోలాహాల నడుమ అంగరంగ వైభవంగా రథోత్సవ ఊరేగింపు నిర్వహించారు ప్రతి సంవత్సరం శ్రీ రామనవమి అనంతరం ఈ రథోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహిస్తామని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు రథోత్సవంకు అడుగడుగున ప్రజలు బ్రహ్మరథం పడుతూ జైశ్రీరామ్ నినాదంతో మార్మోగించారు పుర వీధుల గుండా సాగిన రథోత్సవానికి భక్తులు బిందెలతో నీళ్లు పోసి, కొబ్బరికాయలు కొట్టి ఘనంగా స్వాగతం పలికారు ఈ రథోత్సవ కార్యక్రమంలో పట్టణంతోపాటు పరిసర ప్రాంత ప్రజలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ రథోత్సవం ముందుకు సాగింది ఈ రథోత్సవం ఉదయం నుండి మధ్యాహ్నాం వరకు భక్తులు ఎండను సైతం లెక్కచేయకుండా రథోత్సవ కార్యక్రమం ముగిసేవరకు ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా రథోత్సవంలో పాల్గొన్నారు శ్రీరామనవమి రథోత్సవ ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ ధనుంజయ, ఎస్ఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో శ్రీరామ నవమి ఉత్సవ కమిటి సభ్యులు పసునూరి యుగేందర్ రెడ్డి, నీలా లక్ష్మయ్య, మైల బుచ్చిరెడ్డి, మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహా, ఎంపిపి నల్లగాను జాన్ యాదవ్, శిరందాసు కృష్ణయ్య, వడ్త్య దేవేందర్ నాయక్, రైబస మాజీ అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, ఎంపిటిసి సి హెచ్ శివ గౌడ్, వస్కుల తిరుపతమ్మ కాశయ్య, మారం రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఊట్కురి వేమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, చందా ధనుంజయ, బొడ్డుపల్లి శంకర్, బూడిద వెంకటయ్య, ఎంపిటిసి జగన్,నీలా విజయ్, పెద్దిశెట్టి సుధాకర్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, కోట్ల జగదీష్,నీలం శ్రీనివాస్ యాదవ్, కైసర్ ఖాన్,కుంభం యాదగిరి గౌడ్, ఆలయ కమిటి ప్రధాన కార్యదర్శి బాలరాజ్ గౌడ్, కోశాధికారి ఆంజనేయులు, పురోహితులు పాలా గణపతి శర్మ, పాలా సదాశివ శర్మ, దేరం జయప్రకాష్ శర్మ, గంటసాల శివప్రసాద్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు